RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శుక్రవారం 25-7-2026 | సంచిక: 13 | సంఖ్య: 297 పేజీలు: 8 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి




## తల్లి, చెల్లిని గౌరవించని వారు రాజకీయాలకు అనర్హులన్న సీఎం

ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు: సీఎం చంద్రబాబు

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యను ప్రస్తావిస్తూ గత పాలనపై విమర్శలు

పిల్లలకు చదువును మించిన గొప్ప ఆస్తి మరొకటి లేదని స్పష్టీకరణ

ప్రభుత్వ బడులపై నమ్మకంతో లక్షా పది వేల మంది చేరారని వెల్లడి

ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం



2లో

తల్లిని, సొంత చెల్లిని గౌరవించని వారు సమాజానికి ఏం మేలు చేస్తారని, అలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి అనర్హులని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీస విలువలు లేని వారు రాజకీయాల్లో కొనసాగడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని ఆయన అన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న చంద్రబాబు, గత ప్రభుత్వ హయాంలో అరాచకాలు జరిగాయంటూ ధ్వజమెత్తారు. ఈ నియోజకవర్గంలోనే ఒక దళిత డ్రైవర్‌ను దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని

## క్యూర్ జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు

నగరానికి దూరంగా ఉంటే పేదల ఉపాధికి ఇబ్బందులొస్తాయి

ఔటర్ లోపల అనువైన ప్రభుత్వ భూములు గుర్తించండి

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



## పవన్ కోసం కలసికట్టుగా పనిచేద్దాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని జనసైనికులకు నాదెండ్ల పిలుపు

గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టాలని హితవు

అన్ని పదవులు ఒకేసారి ఆశించవద్దన్న మనోహర్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా జనసేన శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు నీట్‌పై చర్చ ఉండదన్న రాహుల్

నీట్ వివాదంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

సభలో తన మైక్‌ను లాగేసుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపణ

మంత్రి రాజీనామా డిమాండ్‌తో పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్టంభన

# ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళన

విద్యార్థుల దెబ్బకు తలొగ్గిన కేంద్రం

47 మంది అధికారులపై వేటు

లీగల్, క్రిమినల్ చర్యలు కూడా

లీకేజీకి పాల్పడితే పదేండ్ల జైలు

ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఓకే

న్యూఢిల్లీ, జూలై 24: విద్యార్థుల దెబ్బకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తలొగ్గింది. నీట్ యూజీ 2026 పరీక్షలో జరిగిన లీకేజ్‌పై జంతర్ మంతర్‌లో నిరసలు కొనసాగిస్తున్న విద్యార్థుల డిమాండ్లకు అంగీకరించిన కేంద్రం.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)లో భారీ ప్రక్షాళన చేపట్టింది. అందులో విధులు నిర్వహిస్తున్న 47 మంది అధికారులపై వేటువేసిన ప్రభుత్వం.. అనేక పోటీ పరీక్షలు, నియామక పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్‌టీఏలో సంపూర్ణ మార్పులను చేపట్టింది. పరీక్ష పేపర్ల లీకేజ్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలకు కేంద్రం నడుం బిగించింది.



2లో

## మారని తీరు..సాగని సభలు

పార్లమెంట్ ఉభయసభల్లో కొనసాగిన ప్రతిష్టంభన

పేపర్ లీక్‌లపై చర్చించండి..

సమాధానమిస్తామన్న కేంద్రం

ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టిన విపక్షం



న్యూఢిల్లీ: పార్లమెంట్ సమావేశాలు వరుసగా ఐదో రోజూ ఉభయసభల ప్రతిష్ఠంభనతోనే ముగిశాయి. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంపై వెంటనే చర్చ చేపట్టాలని,

2లో



## నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోందన్న బండి సంజయ్

నీట్ ఘటనపై మోదీ తీవ్రంగా కలత చెందారని వ్యాఖ్య

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?



2లో

బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి లోపాయకారీ ఒప్పందం ఉందన్న మహేశ్ గౌడ్

వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపణ

రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# క్యూర్ జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్: రాష్ట్రంలోని కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో నిర్మించే ఎల్ఐజీ (ఇందిరమ్మ ఇళ్లు) ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించి వాటిని ఈ ఇళ్ల నిర్మాణానికి కేటాయించాలని, ప్రతిగా ఆయా శాఖలకు వేరే చోట స్థలాలు ఇవ్వాలని సూచించారు. జనావాసాలకు దూరంగా ఇళ్లను కేటాయిస్తే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. అలా కాకుండా పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై శుక్రవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణానికి చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు సీఎం దృష్టికి తేగా.. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, సంబంధిత శాఖలకు వేరేచోట స్థలాన్ని కేటాయించాలని సీఎం ఆదేశించారు. సంబంధిత నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శులు ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

పరీక్ష పత్రాల లీకేజ్‌లకు కఠినమైన శిక్షలను ఖరారు చేసే ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. లీకేజ్ బాధ్యులకు 10 ఏండ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల జరిమానా గరిష్ఠంగా విధించేలా చట్టంలో మార్పులు తీసుకువచ్చే ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీకేజ్‌పై విద్యార్థులు ఆందోళన నిర్వహిస్తున్న నేపథ్యంలో 47 మంది అధికారులను ఎన్‌టీఏ ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేసింది. వీరిలో కొందరిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు ఉంటాయని తెలిపింది. పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజ్‌ల కారణంగా వివాదాల్లో చిక్కుకున్న ఎన్‌టీఏలో సమగ్ర మార్పులు తీసుకురావడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. నీట్ యూజీ పేపర్ లీక్‌పై తీవ్రస్థాయిలో వివాదం ఏర్పడిన నేపథ్యంలో కేంద్రం ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళనను చేపట్టింది. ప్రతిపాదిత సమూల మార్పులు ఏజెన్సీ పనితీరును పూర్తిగా మార్చివేసి, జాతీయ స్థాయి పరీక్షలపై ప్రజలకున్న విశ్వాసాన్ని పునరుద్ధరించనున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం జేఈఈ, నీట్ వంటి వాటితోసహా 15-20 జాతీయ స్థాయి ప్రవేశ, నియామక పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహిస్తున్నది. ఈ ప్రక్షాళనలో ఔట్‌సోర్సింగ్ ఫ్రేమ్‌వర్క్, కార్యాచరణ ప్రక్రియలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. పర్యవేక్షణను బలోపేతం చేయడానికి, ప్రస్తుతం ఉన్న లోపాలను సరిదిద్దడానికి ప్రభు త్వం ఈ ఏజెన్సీకి చెందిన ఔట్‌సోర్సింగ్ స్వరూపాన్ని పూర్తిగా మార్చాలని యోచిస్తున్నది.

**10 ఏండ్ల జైలు, రూ.10 కోట్ల జరిమానా**

పరీక్ష పత్రాల లీకేజ్‌తో సంబంధం ఉన్న వారికి కఠిన శిక్షలు ప్రతిపాదిస్తూ పేపర్ లీక్‌ల నివారణ చట్ట సవరణల ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నేరాలకు పాల్పడిన వారికి గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పేపర్ లీక్ కేసులలో దోషులకు ప్రస్తుత మూడు సంవత్సరాల కనిష్ఠ జైలు శిక్షను ఐదేండ్లకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. నీట్ పరీక్షలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై నిరసనలు జరుగుతుండడం, పోటీ పరీక్షల విశ్వసనీయతను పరిరక్షించడానికి కఠిన భద్రతా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం త్వరలోనే ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడుతుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారం తెలిపారు. ఈ బిల్లును తీసుకురావడంలో ఎటువంటి జాప్యం ఉండరాదని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించినట్లు ఆయన చెప్పారు.

**పాత చట్టంలో మార్పులు**

పరీక్ష పత్రాల లీకేజ్‌కి సంబంధించిన వివాదాలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో కేంద్రం 2024లో పబ్లిక్ ఎగ్జామినేషన్స్(అక్రమ పద్ధతుల నివారణ) చట్టం తీసుకొచ్చింది. దాదాపు నాలుగు నెలల తర్వాత నీట్, నెట్ ప్రశ్నపత్రాల లీకేజ్ ఆరోపణల నేపథ్యంలో తీవ్ర ఆందోళనలు నెలకొన్న తరుణంలో 2024 జూన్‌లో ఈ చట్టానికి సబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. ఈ చట్టం రాకముందు కేంద్ర ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థల ద్వారా నిర్వహించే ప్రభుత్వ పరీక్షల ప్రక్రియలో వివిధ సంస్థలు అవలంబించే అక్రమ పద్ధతులు లేదా పాల్పడే నేరాలను అడ్డుకునేందుకు ఎటువంటి నిర్దిష్టమైన సమగ్ర చట్టం లేదు. యూపీఎస్‌సీ, ఎస్ఎస్‌సీ, రైల్వేలు, బ్యాంకింగ్ పరీక్షలు, ఎన్‌టీఏ నిర్వహించే ప్రభుత్వ పరీక్షలలో అక్రమాలను నివారించడం ఈ చట్టం లక్ష్యం.

# నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు. నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు. ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు.

# పవన్ కోసం కలసికట్టుగా పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పార్టీలో అంతర్గత విభేదాలకు, గ్రూపు రాజకీయాలకు ఏమాత్రం తావులేకుండా అందరూ కలసికట్టుగా పనిచేయాలని స్పష్టం చేశారు. "మనమంతా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వం కోసమే పనిచేస్తున్నాం.. వ్యక్తిగత వర్గాలు వద్దే వద్దు" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో అనేక ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ జనసేన ధైర్యంగా నిలబడిందని, విజయవాడలోని 39 డివిజన్లలో పోటీ చేసి సుమారు 50 వేల ఓట్లు సాధించడమే పార్టీకి ఉన్న క్షేత్రస్థాయి బలానికి నిదర్శనమని అన్నారు. ఆ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల శ్రమను పార్టీ ఎప్పటికీ మరువదని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునేవారు కేవలం సింబల్ పైనే ఆధారపడకుండా, వ్యక్తిగత విశ్వసనీయతను, ప్రజలతో అనుబంధాన్ని పెంచుకోవాలని సూచించారు. కేవలం కార్లలో తిరుగుతూ పెద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టినంత మాత్రాన ఓట్లు రావని, సమస్యల పరిష్కారంలో భాగమైనప్పుడే ప్రజలు మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు.ప్రస్తుతం జనసేన



ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నందున అన్ని పదవులను ఒకేసారి ఆశించడం సరికాదని, దశాబ్దాలుగా ఉన్న ఇతర కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ క్రమంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో సోషల్ మీడియా వేదికగా జనసేన పార్టీపై, పవన్ కల్యాణ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను, దుష్ప్రచారాన్ని కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# తల్లి, చెల్లిని గౌరవించని వారు రాజకీయాలకు అనర్హులన్న సీఎం

(మొదటి పేజీ తరువాయి)

డోర్ డెలివరీ చేసిన నేతలు రాజకీయం చేశారని, అలాంటి దుర్మార్గాలను ప్రజలు మరిచిపోకూడదని పిలుపునిచ్చారు. మంచిని ప్రోత్సహించి, చెడును నిలదీసినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాము రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి కూటమిగా పనిచేస్తుంటే, కొందరు మాత్రం కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పిస్తే, దానిపైనా విమర్శలు చేస్తూ నియామకమైన టీచర్ల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, అధికారులు గానీ, నేతలు గానీ ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థ ప్రాధాన్యతను వివరిస్తూ.. పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వగలిగే శాశ్వతమైన, గొప్ప ఆస్తి చదువేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే విద్యాశాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వ బడులపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, అందుకే ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల నుంచి లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశాలకు తల్లులతో పాటు తండ్రులు కూడా తప్పనిసరిగా హాజరై తమ పిల్లల ప్రగతిని సమీక్షించుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని గత ప్రభుత్వానికి భిన్నంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని గుర్తుచేశారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను ఆపలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తల్లికి వందనం నిధులను ఇప్పటికే తల్లుల ఖాతాల్లో జమ చేశామని, పతి నెలా ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2.0 కింద గ్యాస్ సిలిండర్లు వంటి హామీలను నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఆగస్టు నుంచి 'సంజీవని' హెల్త్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని, ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.సభలో పలువురు విద్యార్థులు తమ లక్ష్యాలు, ఆశయాలను వెల్లడించగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వారిని అభినందించారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు లోక్‌సభలో ఎలాంటి చర్చకూ ఒప్పుకునేది లేదని విపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ శుక్రవారం స్పష్టం చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించాకే తదుపరి సంభాషణ ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ వాయిదా పడిన కాసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతకుముందు, పేపర్ లీకేజీల అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రకటించారు. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు తెస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ చర్చకు సహకరించాలని రిజిజు కోరారు. అనంతరం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, తన మైక్‌ను లాగేసుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల తరఫున విపక్షాలు మూడు ప్రధాన డిమాండ్లు చేస్తున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అవి:

1. "అవినీతిపరుడైన" విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.
2. నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసి, కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.
3. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలి."ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించే వరకు మేం ఎలాంటి చర్చలు జరపబోం," అని రాహుల్ దృఢంగా చెప్పారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి నీట్-యూజీ పరీక్ష పత్రాల లీకేజీ అంశం పార్లమెంటును కుదిపేస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెచ్చామని చెబుతున్నప్పటికీ, మంత్రి రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ వివాదంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# మారని తీరు..సాగని సభలు

(మొదటి పేజీ తరువాయి)

విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ సహా ఇండియా కూటమి సభ్యులు పట్టుబట్టడంతో లోక్‌సభ, రాజ్యసభల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. పేపర్ లీక్‌పై ప్రభుత్వం చర్చకు సిద్ధమని ప్రకటించినా, ముందుగా ప్రధాన్‌ను తొలగించాల్సిందేనంటూ ప్రతిపక్షం పట్టుబట్టింది. విపక్ష ఎంపీల ఆందోళనలతో పలుమార్లు వాయిదా పడింది. ఉభయసభలను చివరకు సోమవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు. లోక్‌సభ శుక్రవారం తొలి వాయిదా అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ప్రారంభం అయ్యాక సైతం విపక్షాలు ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతూ నినాదాలతో సభను హోరెత్తించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దీనిపై స్పందిస్తూ.. ప్రభుత్వం మొదటి నుంచీ నీట్ అంశంపై చర్చకు సిద్ధంగా ఉందని, ప్రతిపక్షమే షరతులు విధిస్తూ సభను నడవనివ్వడం లేదని విమర్శించారు. ప్రధాని మోదీ ఇప్పటికే నీట్ విషయంలో దేశానికి హామీ ఇచ్చారని, నీట్‌లో జరిగిన అవకతవకలు, ప్రశ్న పత్రం లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టం తీసుకొస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేరును నేరుగా ప్రస్తావిస్తూ, 'మీరు మీ పార్టీ సభ్యులను ఒప్పించండి. సభను అడ్డుకోవడం మాని దేశ యువతకు సంబంధించిన ఈ కీలక అంశంపై చర్చ జరగనివ్వండి. పార్లమెంట్ సమయాన్ని వృథా చేయొద్దు'అని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ విపక్ష ఎంపీల నిరసనలు సద్దుమణగలేదు. ప్రతిపక్ష సభ్యులు 'విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి'అంటూ నినాదాలు కొనసాగించడంతో సభను సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ విపక్షాలు నిరసనలు కొనసాగాయి. పేపర్‌లీకేజీ డిమాండ్‌తో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం, మంత్రి ప్రధాన్ రాజీనామా చేయకపోవడంపై ప్రతిపక్ష నేత ఖర్గే ప్రస్తావించిన కొద్దిసేపటికే తీవ్ర గందరగోళం నెలకొని, సభ వాయిదా పడింది. మధ్యాహ్నం తర్వాత రాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ 'జాతీయ గౌరవానికి అవమానాల నిరోధక (సవరణ) బిల్లు--2026'ను ప్రవేశపెట్టారు. జనగణమనతో సమానంగా వందే మాతర గీతానికి చట్టపరమైన రక్షణ కల్పించడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. అయితే ఈ బిల్లును సీపీఎం తీవ్రంగా వ్యతిరేకించింది. సీపీఐ సభ్యుడు సంతోష్ కుమార్ విద్యార్థుల ఉద్యమం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చారని విమర్శించారు. అనంతరం ప్రతిపక్ష నిరసనలు కొనసాగడంతో రాజ్యసభను సోమవారానికి వాయిదా వేశారు.

**ప్రధాన్ తొలగింపే మొదటి షరతు: రాహుల్**

మంత్రి రిజిజు ప్రకటన అనంతరం పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించకపోతే ప్రభుత్వంతో చర్చల్లో పాల్గొనబోమని స్పష్టం చేశారు. 'విద్యార్థుల డిమాండ్లు మూడున్నాయి. అవినీతిపరుడైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించడం. విద్యార్థులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవడం. ప్రధానమంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పడం... ఈ మూడు డిమాండ్లు నెరవేర్చకుండా ఎలాంటి చర్చ జరగదు'అని తేల్చి చెప్పారు.

# ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?

ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు.నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు.



# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ ప్రజలకు తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..!**

**మేడ్చల్ 24 (నేటి ప్రస్థానం ):** తెలంగాణ రాష్ట్రం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్,ఉమ్మడి మేడ్చల్ మండల,మేడ్చల్ డివిజన్ ప్రజా ప్రతినిధులకు,అది . కారులకు,అనధికారులకు,పుర ప్రముఖులకు,నాయకులకు,కార్యకర్తలకు,ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా,పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు,ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ హిందువుల ఆది పండుగ ఈ తొలి ఏకాదశి పర్వదినాన తెలంగాణ రాష్ట్ర,మేడ్చల్ ప్రజలకు శుభం జరగాలని మనసారా కోరుకుంటూ ఈ ఆషాడ తొలి ఏకాదశిని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,శ్రీ మహా విష్ణువు ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ.. తెలంగాణ రాష్ట్రం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్,ఉమ్మడి మేడ్చల్ మండల,మేడ్చల్ డివిజన్ ప్రజా ప్రతినిధులకు,అధికారులకు,అనధికారులకు,పుర ప్రముఖులకు,నాయకులకు,కార్యకర్తలకు,ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా,పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు,ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## రక్తంతో లేఖ చూసి చాలా బాధపడ్డాను ఎమ్మెల్యే మల్లారెడ్డి

**సికిందరాబాద్:** తనకు బీఆర్ఎస్ కార్యకర్త రక్తంతో రాసిన లేఖపై మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. ఆ లేఖ తనను ఎంతో బాధించిందని, ఆ కార్యకర్త ఎవరో కనుక్కొని తప్పకుండా కలుస్తానని తెలిపారు. శుక్రవారం నాడు బోయిన్పల్లిలో జరిగిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మల్లారెడ్డి.. తాను ఏ పార్టీలోకీ మారడం లేదని, బీఆర్ఎస్లోనే ఉంటానని మరోసారి స్పష్టం చేశారు.

## మంగళగిరిలో కుంకీ ఏనుగులకు డిప్యూటీ సీఎం పవన్ స్వాగతం

మంగళగిరి: విజయనగరం, మన్యం జిల్లాల్లో పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగుల గుంపుని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగుల్ని పంపిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పలమనేరు నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకు వెళ్తున్న కుంకీ ఏనుగులకు మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద పవన్ స్వాగతం పలికారు. కుంకీ ఏనుగులకి చెరుకు గెడల్ని ఆహారంగా అందించారు. కుంకీలు జయంత్, అభిమన్యుకు పూలమాలలు వేశారు. ఈ రెండు కుంకీలను పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపునకు తరలిస్తారు. అక్కడి నుంచి అడవి ఏనుగులు సంచరించే ప్రాంతాలకు తీసుకెళ్లి వాటిని కట్టడి చేసేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారు

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**రామడుగు:** మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు తదితరులు తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మాల్దా బీఎస్ ఎఫ్ క్యాంపులో కాల్పుల కలకలం..

### ఇద్దరు జవాన్లు మృతి.. పోలీసుల అదుపులో ఒకరు

**కోల్ కతా:** పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లా బంగ్లా దేశ్ సరిహద్దు బీఎస్ఎఫ్ క్యాంపులో కాల్పుల కలకలం రేపింది. తోటి జవాన్లపై బీఎస్ఎఫ్ జవాన్ విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో జవాన్కు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. కాల్పులకు పాల్పడిన శివమ్ మిశ్రాను అరెస్ట్ చేశారు.

## హిమాయత్ నగర్ లో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

**హైదరాబాద్:** ఢిల్లీలో రాహుల్ గాంధీ పై దాడిని, విద్యార్థులపై లాఠీ చార్జీని, అరెస్టులను ఖండిస్తూ... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హిమాయత్ నగర్ కూడలి నుంచి హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. హిమాయత్ నగర్ వై జంక్షన్ నుండి హైదర్ గూడ చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ చేపట్టారు. నీట్ పేపర్ లికేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం అడుతుందని ఆరోపించారు.

# ప్రతిభకు చేయూత.. విద్యార్థిని భవిష్యత్తుకు ఎమ్మెల్యే జీఎంఆర్ అండ

### బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందిన హర్షినికి రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం

### పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని భరోసా

### ఉన్నత విద్యాభ్యాసానికి అన్ని విధాలా సహకరిస్తానన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**గుమ్మడిదల (పటాన్చెరు), జూలై 24 (నేటి ప్రస్థానం):** ఆర్థిక ఇబ్బందులు ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారకూడదనే లక్ష్యంతో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందిన నిరుపేద విద్యార్థిని హర్షినికి రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి ఆమె ఉన్నత విద్యకు భరోసా కల్పించారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన హర్షిని 574 మార్కులు సాధించి ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఫీజులు చెల్లించడం కష్టసాధ్యంగా మారి, ఉన్నత విద్య కొనసాగింపుపై ఆందోళన నెలకొంది. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాసర ట్రిపుల్ ఐటీలో ఆరు సంవత్సరాల విద్యాభ్యాసానికి అవసరమైన ఫీజుల కోసం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని



అందజేసి చదువును నిరాటంకంగా కొనసాగించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన విద్యార్థులు కేవలం ఆర్థిక సమస్యల కారణంగా తమ లక్ష్యాలకు దూరం కాకూడదని అన్నారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, అలాంటి ప్రతిభావంతులకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. హర్షిని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సహాయంపై విద్యార్థిని హర్షిని, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ విద్యా ప్రయాణానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వీరన్నగూడెంలో కొత్త బోరు పనులకు శ్రీకారం

### 10వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా ఆధ్వర్యంలో బోరు పనుల ప్రారంభం

### మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ప్రారంభం.. నిరంతరాయ తాగునీటి సరఫరాకు ప్రాధాన్యమని వెల్లడి

**గుమ్మడిదల, జూలై 24 ( నేటి ప్రస్థానం ):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ కొత్త బోర్ల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలో 10వ వార్డు వీరన్నగూడెంలో వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా ఆధ్వర్యంలో చేపట్టిన నూతన బోరు తవ్వక పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి కొత్త బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యపై వెంటనే స్పందిస్తూ శాశ్వత పరిష్కార చర్యలు చేపడుతున్నామని, అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి



సారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా మాట్లాడుతూ, వార్డులో తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త బోరు ఏర్పాటు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పనులతో స్థానికులకు తాగునీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు గిద్దె విజయలక్ష్మి, సురభి కుమార్ గౌడ్, కత్తుల రమేష్, మాజీ సర్పంచ్లు పొన్నబోయిన వేణు,అలేటి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు హుస్సేన్, సత్యనారాయణ, వెంకట్రాం రెడ్డి, మహేష్ మాజీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





# అత్వెల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా మాదిరి ఎన్నికలు నిర్వహణ



**మేడ్చల్ 24 (నేటి ప్రస్థానం) :** త్వెల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా మాదిరి ఎన్నికలు నిర్వహణ ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి ఎన్నిక నియామవళిని ప్రకటించి ఉదయం నుంచి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు చేత ఓటింగ్ చేయించి పాఠశాల విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. మధ్యాహ్నం తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభించగా హెడ్ బాయ్ గా ప్రవీణ్,హెడ్ గర్ల్ గా నందిని, డిప్యూటీ హెడ్ బాయిగా హర్ష సిద్దార్థ, డిప్యూటీ హెడ్ గర్ల్ గా ప్రయాణం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల దత్తత అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి నల్లారెడ్డి గారు



ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజాస్వామ్యం యొక్క విలువలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ మాణిక్యాలరావు ఉపాధ్యాయులు గడప నవీన్, రాంబాబు,పద్మలత, వసీం, మంజుల, రితుబాసిన్, ప్రభాకర్, రంగారావు, విజయలక్ష్మి,సోనీ తదితరులు పాల్గొన్నారు.







## టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ఖమ్మం:** టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో గల జిల్లా నాయకత్వం ఉద్యోగుల సమస్యల కోసం పోరాట పటిమ ప్రదర్శించడమే కాకుండా తల్లి తండ్రిని కోల్పోయి ఆపదలో కష్టకాలంలో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ నలుగురు ఆడ పిల్లలను అందుకొని ఇటీవల మృతి చెందిన నర్సింగ్ (లస్కర్) కుటుంబానికి అపన్న హస్తం అందించి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ చరిత్రలోనే ప్రప్రదంగా ప్రస్తుతం పనిచేస్తున్న చురుకైన జిల్లా నాయకత్వం ఒక్కటిగా నిలిచి ఆ కుటుంబాన్ని ఉడతా భక్తిగా చిన్న సహాయం చేసి ఆదుకోవడం ఆ నలుగురి ఆడపిల్లల కళ్ళల్లో ఆనందం నింపడం జరిగినది. ఇంకా ముందు ముందు విపత్కాల పరిస్థితిలో అనుకోని సంఘటనలు జరిగి నలిగిపోతున్న ఉద్యోగ మరికొన్ని కుటుంబాలకు సైతం ఉడతా భక్తిగా సహాయ సహకారాలు అందిస్తూన్నారు. ఉద్యోగ కుటుంబాల్లో మీకు మేము సైతం ఉన్నామంటూ ధైర్యాన్ని వారి కళ్ళల్లో కొంచమైనా ఆనందాన్ని వెలుగులను నింపుదామని యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న పలు యూనియన్ జిల్లా నాయకులు రాజకీయ నాయకులు అధికారులు తోటి ఉద్యోగస్తులు పలువురు వీరిని అభినందనలతో ముంచేత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తొక్కేపాండా సురేష్ కోశాధికారి ఈశ్వర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాటి మల్లారెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ సూరిబాబు పాలేరు డివిజన్ నాయకులు ఉల్లోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## షిర్డిసాయి మందిరంలో సాయి నాధుడికి కొత్త నోటులతో అలంకరణ

**పూర్ణాహుతి అన్నంతో అభిషేకం సుదర్శన్ హోమం పంచమృతంతో అభిషేకలు**






**ఖమ్మం:** ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో బాబా వారికి అన్నంతో అభిషేకం మరియు కనకాభిషేకం చండీ హోమం జరిగింది. అదేవిధంగా బాబా వారి మందిరంలో గత నాలుగు రోజులుగా లక్ష్మీ గణపతి హోమం ఆంజనేయ హోమం సుదర్శన్ హోమం లు జరిగాయి. చివరి హోమం చండీ హోమం పూర్ణాహుతి జరిగింది. 108 యజ్ఞ కలశాలతో పంచమృతంతో అభిషేకలు జరిగింది. బాబా వారిని కొత్త నోటులతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి షిరిడి సాయి మందిరం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు సెక్రటరీ అరవపల్లి నిరంజన్ పొట్టి ప్రసాద్ కురువెళ్ల జగన్మోహన్రావు కాకరపర్తి సూర్యనారాయణ వేములపల్లి శ్రీనివాసరావు వేములపల్లి నరేష్ గన్నవరపు నాగేశ్వరరావు కుసుమ శ్రీనివాసరావు హనుమంతరావు నూనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి వార్డు సభ్యుడు నరేష్ ఆర్థిక సహాయం అందజేత


**తలకొండపల్లి జులై 24:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ పరిధిలోని సంఘయపల్లి గ్రామంలో మానవత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పంబ్బాల సాయమ్మ కుటుంబానికి స్థానిక 9వ వార్డు సభ్యుడు నరేష్ ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆ కుటుంబానికి 2,000 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు నరేష్ మాట్లాడుతూ..9వ వార్డు పరిధిలో నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే, వారి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగ ఆర్థిక సాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితుల్లో పేదలను ఆదుకోవడానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు



# అమీన్పూర్ ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటన

**జూలై 25న అధికారులతో కలిసి కాలనీల్లో పర్యటించనున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**ప్రజలు సమస్యలను నేరుగా తెలియజేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పిలుపు**





**గుమ్మడిదల (అమీన్పూర్), జూలై 24 ( నేటి ప్రస్థానం ):** అమీన్పూర్ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ చిన్నమైల అంజిరెడ్డి తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ నివాసంలో జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ సమస్యలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, అమీన్పూర్ మండలంలోని అనేక కాలనీల్లో డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరమని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ చిన్నమైల అంజిరెడ్డి, జూలై 25 శనివారం ఉదయం 7:30 గంటల నుంచి 11:00 గంటల వరకు సంబంధిత అధికారులతో కలిసి అమీన్పూర్ మండలంలోని కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తామని తెలిపారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులతో సమన్వయం చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రాంత సమస్యలను నేరుగా ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, యువమోర్చా, మహిళా మోర్చా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చీమలదారి శ్రీహరి, రాజేందర్ గౌడ్, వడ్డే రమేష్, చిన్న రొయ్యల కృష్ణ ముదిరాజ్, ఈర్ల భాస్కర్ ముదిరాజ్, వేణుగోపాల్, సృజనా గౌడ్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ కుమార్ గౌడ్, జయ బాలరాజ్, బూత్ అధ్యక్షుడు రాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు





**నాగులపహాడ్, జూలై 24:** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పెంపొందించేందుకు శుక్రవారం నాగులపహాడ్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి అందించే కందులు, జొన్నలు, పెసర, మినుములు, బొబ్బర్లు వంటి ప్రత్యామ్నాయ పంటలను ఆగస్టు 15వ తేదీ వరకు సాగు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, కొద్దిపాటి నీటి వసతి ఉన్న రైతులు బోరు నీటిపై వరి సాగు చేయాలనుకుంటే, తక్కువ విస్తీర్ణంలో స్వల్పకాలిక వరి రకాలను మాత్రమే సాగు చేయాలని సూచించారు. సమావేశం అనంతరం గ్రామ సర్పంచ్ శంకరమద్ది నిరంజన్ రెడ్డి రెండు ఎకరాల్లో సాగు చేసిన కూరగాయల పంటలను, రైతు కిరణ్ రెడ్డి సాగు చేసిన పెసర పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కూరగాయల పంటలకు పురుగుల నివారణతో పాటు పరాగసంపర్క కీటకాలను ఆకర్షించేందుకు బంతి పూలను రక్షణ పంటగా (Trap Crop/Border Crop) పొలం చుట్టూ సాగు చేయాలని నిరంజన్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఇూజూ) కోడి మురళి, గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్ రెడ్డి, ఇంద్రయ్య, దుర్గయ్య, గోవర్ధన్ తదితర రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి పొదుపు చర్యలు పాటిస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ హామీలు ఎ ఒక్కటి అమలు కాలేదు: బీజేపీ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి






**రాజేంద్ర నగర్, జూలై 24 :** షాద్నగర్లో శుక్రవారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ముఖ్యంగా రైతులు, మహిళలు ఆశించిన మేరకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందడం లేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందని అన్నారు. బహదూర్గూడ ప్రాంతంలో సుమారు 650 ఎకరాల భూసేకరణ, అలాగే 350 ఎకరాల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకునే చర్యల వల్ల రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రైతుల హక్కులను పరిరక్షించేందుకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మహిళలకు సంబంధించి ఎన్నికల సమయంలో ప్రకటించిన మహాలక్ష్మి పథకం సహా పలు ఆర్థిక సహాయ హామీల అమలుపై అనేక సందేహాలు, ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ఎన్నికల హామీల ప్రకారం లబ్ధి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాలు, భద్రత అంశాల్లో ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ఎన్నికల హామీల అమలులో పూర్తి పారదర్శకత పాటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు, విదేశాంగం, జాతీయ భద్రత తదితర రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు

**ఘనంగా నిర్వహించిన బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్.**




బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కె టి ఆర్రి పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండలంలోని వికాసం పాఠశాలలో మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంద్ర జైవంత్ రావు బి ఆర్ ఎస్ బి ఆర్ ఎస్ వి నాయకులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధరణి రాజేష్ మాట్లాడుతూ.. ప్రజా సేవకు నిర్వచనం, నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు రూపం,ప్రజల నాయకులు కేటీఆర్ గారని తెలిపారు.వారు ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యలతో సుఖ సంతోషాలతో బాగుండాలని ప్రజా సేవలో మరింత ముందు ఉండి ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆజ్మీరా జయ చంద్ర దూట మహేందర్ సిడం సోనే రావు కమేరి రాజు సాజిద్ రాథోడ్ అన్వేష్ జాదవ్ గిరి నాయక్ గౌవాస్కర్ మహేష్ పొన్నం సాయి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ లో విద్యాసంస్థలు, కళాశాలల బంద్

**అదిలాబాద్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ విద్యను బలహీనపరిచే నిర్ణయాలు, విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం, విద్యా రంగంలో ప్రైవేటీకరణను నిరసిస్తూ విద్యాసంస్థలు, కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్యు (గ్రాణాఖ) అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, జిల్లా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను తీవ్రంగా ఖండించారు. నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ౼ా×ాఖీ నాయకుడు కేశవ్, ౼ా×ాఖ నాయకుడు కపిల్, ాఖీ× నాయకుడు ఇసాక్, దీ=ూం నాయకుడు శివకుమార్, ౼ా×ఖీ నాయకుడు భాస్కర్ తదితరులు పాల్గొని బంద్‌కు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ ఈ బంద్‌కు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తల్లికి వందనం'తో ఆర్థిక ఊరట

**ప్రభుత్వ స్కూళ్లో మంచి విద్య...నాణ్యమైన భోజనం**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో ముఖాముఖీలో ఆదివాసీ మహిళలు**

**రంపచోడవరం, జూలై 24:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతిబిడ్డకు ఆర్థిక సాయం అందుతుండటంతో తమకు విద్యా ఖర్చుల భారం గణనీయంగా తగ్గిందని గిరిజన మహిళలు అన్నారు. ఈ పథకం తమ పిల్లల చదువుకు ఎంతో అండగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం పోలవరం జిల్లా రంపచోడవరంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రికి ఆదివాసీ మహిళలు సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సరస్వతి దేవికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**'తల్లికి వందనం' లబ్ధిదారులతో ఆత్మీయ సంభాషణ**

తల్లికి వందనం' పథకం లబ్ధిదారులైన గిరిజన మహిళలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు ఎంతో మెరుగుపడ్డాయని తెలిపారు. పాఠశాలల్లో మంచి విద్యా వాతావరణం నెలకొల్పడంతో పాటు పరిశుభ్రమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని వివరించారు. అదే విధంగా తమకు స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల పట్టణాలకు వెళ్లి చిరు వ్యాపారాలు చేసుకోవడం సులభమైందని, ఈ పథకం మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతోందని గిరిజన మహిళలు తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది విజ్ఞప్తితో వారికీ తల్లికి వందనం అమలు చేస్తున్నామని సీఎంకు మంత్రి లోకేష్ వివరించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గిరిజన మహిళలతో కలిసి ఆత్మీయంగా సెల్ఫీ దిగారు.

## దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల పరిరక్షణకై శాంతియుత మహా దీక్షలు

దళిత క్రైస్తవుల పట్ల వివక్షకు వ్యతిరేకంగా,భారత రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్ హక్కుల పరిరక్షణకై శాంతియుత మహా దీక్షలు చేపట్టనున్నామని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన దళిత క్రైస్తవ నాయకులతో కలిసి శాంతియుత మహా దీక్షలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. రిజర్వేషన్ ను మతానికి ముడిపెట్టి అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు లేకుండా చేద్దామని కుట్ర దేశవ్యాప్తంగా జరుగుతుంది అని ఆయన ఆరోపించారు. అందుకే ఆగస్టు 3 నుండి 7వ తేదీ వరకు పార్లమెంట్ సెషన్స్ జరగనున్న నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో 5 రోజుల దళిత క్రైస్తవ శాంతియుత మహా దీక్షలు చేపట్టనున్నమని తెలిపారు.దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణకై చేపట్టబోయే ఈ దీక్షలలో పెద్ద ఎత్తున దళిత క్రైస్తవులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# విద్యార్థుల హక్కుల కోసం ధర్నా చౌక్‌కు పటాన్చెరు నుంచి భారీ ర్యాలీ

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 300కు పైగా వాహనాలతో యువత, విద్యార్థుల ప్రస్థానం**

**ప్రశ్నాపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళన**

**విద్యార్థుల న్యాయపోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఎమ్మెల్యే**

**గుమ్మడిదల (పటాన్చెరు), జూలై 24 (నేటి ప్రస్థానం):** దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పటాన్చెరు నుంచి భారీ ర్యాలీగా విద్యార్థులు, యువత తరలివెళ్లారు. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో 300కు పైగా కార్లు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ధర్నా చౌక్‌కు బయలుదేరిన ఈ ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో 158కు పైగా పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ఆరోపించారు. నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ



పనితీరులో పారదర్శకత లోపించిందని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారంపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడం నేరంగా మారిందా అని ప్రశ్నించిన ఆయన, విద్యార్థుల న్యాయమైన పోరాటానికి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ జన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పలమనేరు క్యాంపు నుంచి పార్వతీపురానికి కుంకీ ఏనుగుల తరలింపు

**మార్గమధ్యంలో మంగళగిరి వద్ద స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**కుంకీలకు స్వయంగా ఆహారం అందించిన ఉప ముఖ్యమంత్రి**

**జెండా ఊపి గుచ్చిమి క్యాంపుకు సాగనంపిన పవన్ కళ్యాణ్**

పార్వతీపురం మన్యం జిల్లాలో మానవ-ఏనుగు సంఘర్షణల నివారణ చర్యలను బలోపేతం చేసే దిశగా పలమనేరు ముసలమడుగు ఏనుగుల శిబిరం నుంచి గుచ్చిమి ఏనుగుల శిబిరానికి తరలిస్తున్న శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. గజరాజులకు మార్గమధ్యంలో పూలు చల్లి స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి, వాటికి స్వయంగా ఆహారం అందజేశారు. అనంతరం గుచ్చిమి శిబిరానికి బయలుదేరిన కుంకీల రెండో అంచె



ప్రయాణాన్ని జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ప్రయాణంలో కుంకీల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై అటవీ శాఖ అధికారులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. గుచ్చిమి క్యాంపునకు చేరిన అనంతరం నిపుణుల పర్యవేక్షణలో అక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటుపడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జయంత్, అభిమన్యుల సేవలు పార్వతీపురం పరిసర ప్రాంతాల్లో మానవ-ఏనుగు ఘర్షణల నియంత్రణకు ఎంతో ఉపయోగపడనున్నాయని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రజల భద్రత, రైతుల పంటల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యాలను కూటమి ప్రభుత్వం శాస్త్రీయ, మానవీయ విధానాలతో చేపడుతున్న చర్యల్లో భాగంగా కుంకీలను తరలిస్తున్నామని అన్నారు.

**ఒడిశా వైపు నుంచి ఏనుగులు**

ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి ఏనుగుల గుంపులు తరచూ పార్వతీపురం మన్యం జిల్లాలోకి ప్రవేశిస్తూ పంటలు, ఆస్తులకు నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో, మానవ-ఏనుగు ఘర్షణల నివారణకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ కుంకీ ఏనుగులను గుచ్చిమి శిబిరానికి తరలిస్తున్నారు. మానవ-ఏనుగు ఘర్షణల నివారణ చర్యల్లో భాగంగా కుంకీ ఏనుగులైన జయంత్, అభిమన్యులను వినియోగిస్తారు.గతంలో పలమనేరు, చిత్తూరు ప్రాంతాల్లో నిర్వహించిన పలు కీలక ఆపరేషన్లలో ఈ రెండు కుంకీ ఏనుగులు కీలక పాత్ర పోషించాయి. అడవి ఏనుగుల గుంపులను సురక్షితంగా అటవీ ప్రాంతాలకు మళ్లించడంలో ఎంతో చురుకుగా వ్యవహరించాయి.

# కూసుమంచిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కూసుమంచి, జూలై 24:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, యూత్ ఐకాన్, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ , మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 50వ, జన్మదిన వేడుకలను కూసుమంచి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చుతూ సంబరాలు నిర్వహించారు, పార్టీ నాయకులు కార్యకర్తలు కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్ష , కార్యద ర్శులు వేముల వీరయ్య , మహమ్మద్ ఆసిఫ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, ఐటీ ప్రగతి మరియు యువతకు ఉపాధి కల్పనలో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమనీ, ప్రపంచస్థాయి ఐటీ కంపెనీలు హైదరాబాద్ తీసుకు వచ్చిన ఘనత కేటీఆర్దే అన్నారు, సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆయన ఆదర్శంగా నిలిచార న్నారు. గులాబీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని ఘన విజయాలు సాధిస్తుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మల్లిడి వెంకటేశ్వరరావు, జర్పుల బాలాజీ నాయక్, కాసాని సైదులు, మహేష్ నాయక్, కిషన్ నాయక్, బానోత్ శ్రీను నాయక్, నాగు నాయక్, కుంభం కిరణ్ రెడ్డి, రాయబారపు రమేష్, కొవ్వూరి పాపిరెడ్డి ,బుచ్చిబాబు,వీరన్న, శంకర్, గండు రామన్న, వడిత్యా రాజేష్ , సంద్ర బజార్, ప్రభాకర్ రెడ్డి,రామ్మూర్తి, భారీ రమేష్ యాదవ్, నల్లగాటి నాగయ్య, మక్కపల్లి రామకృష్ణ, ఆదేపు సతీష్, ఉదయ్ ,దామల్ల ఉపేందర్, ఆదేపు వెంకటేష్, సైదులు,రవి, జానయ్య, ఓర్సు వెంకన్న, సైదిబాద్, అనిల్ కుమార్, మరియు పార్టీ కార్యక ర్తలు, కేటీఆర్ అభిమా నులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# నీట్ పేపర్ లీక్ కుంభకోణం, విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ విజయవంతం

**మిర్యాలగూడ జూలై 24:** ఎస్ఎఫ్ ఐ, ఎన్ఎస్ యుఐ, ఎఐఎస్ఎఫ్ఐ, ఎఐఎఫ్బి, ఎఐఎఫ్డి సంఘాల ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ కుంభకోణం, విద్యార్థులపై జరిగిన పోలీసు దమనకాండ, ప్రజాస్వామ్య హక్కుల అణచివేతకు నిరసనగా మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యుఐ, ఎఐఎస్ఎఫ్ఐ, ఎఐఎఫ్బి, ఎఐఎఫ్ డిఎస్ ల రాష్ట్ర నాయకులు రాము ఆరిఫ్, కాశి, సైదానాయక్ మాట్లాడుతూదేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యా వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల పాటు కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీతో శ్రమ, ఆశలు, భవిష్యత్తుతో చెలగాటమాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కుంభకోణం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి, పరీక్షల నిర్వహణలో నెలకొన్న అవినీతికి నిదర్శనమన్నారు. నీట్ పేపర్ లీక్‌కు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం, కుంభకోణంపై సమాధానం చెప్పకుండా బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. దేశంలో వరుసగా పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్న అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నీట్ పేపర్ లీక్‌పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిర్వహించిన చలో పార్లమెంట్ లో విద్యార్థులు, యువజనసంఘాల నాయకులపై పోలీసులు. లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, న్యాయం కోరుతున్న విద్యార్థులపై లాఠీలు ఎక్కుపెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేయడం




బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. నిరుద్యోగం, విద్యా రంగ సంక్షోభం, పెరుగుతున్న ఫీజులు, పరీక్షల అక్రమాలపై సమాధానం చెప్పలేని బీజేపీ ప్రభుత్వం పోలీసు దమనకాండతో యువత గొంతును నొక్కివేయాలని చూస్తోందని ఆరోపించారు. విద్యార్థులు ఉద్యోగాలు, పారదర్శక పరీక్షా వ్యవస్థ, విద్యా హక్కుల కోసం పోరాడుతుంటే వారిని శత్రువుల్లా చూడటం సిగ్గుచేటన్నారు. నీట్ పేపర్ లీక్, పోటీ పరీక్షల అక్రమాలు, విద్యా వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థ కారణంగా తీవ్ర మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావా లన్నారు .అదేవిధంగా ప్రజల సమస్యలపై శాంతియుతంగా ఉద్యమిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌పై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, విద్యను వ్యాపారంగా మార్చుతూ, యువత భవిష్యత్తును చీకటిలోకి నెడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను దేశ ప్రజలు తిప్పికొట్టాలన్నారు. నీట్ పేపర్ లీక్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులపై లాఠీచార్జికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సోనమ్ వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలని, బాధిత విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జగన్, ప్రసన్న, లోహి, ఝాన్సీ, ఎఐఎస్‌వట జిల్లా నాయకులు యశ్వంత్, ఎన్ఎస్ యుఐ నాయకులు అజయ్ న్యూ మాన్ యశ్వంత్ కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, బన్నీ, రవి, హనుమత్, సతీష్, మనోహర్, మణి పాల్గొన్నారు.



## స్ఐఆర్ ప్రక్రియను బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ జూలై 24:** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో అడవిదేవులపల్లి మండలానికి చెందిన సర్పంచ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ఎల)తో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొని మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టి, అడవిదేవులపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో 100 శాతం పూర్తి చేసేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియలో ఎలాంటి అర్హులైన ఓటరు కూడా మిస్ కాకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, ప్రతి బీఎల్ఏ తమకు కేటాయించిన బూత్ పరిధిలో పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదగాలి

### తిరుమణి రాఘవేందర్ గౌడ్

**నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ ఆర్ చాయ్ అడ్డ నిర్వాహకులకు**

**శుభాకాంక్షలు తెలియజేసిన రాఘవేందర్ గౌడ్**



**తలకొండపల్లి జులై 24:** యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్వయంకృషితో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి నూతన అవకాశాలను సృష్టించుకోవాలని, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రముఖ బిజెపి యువ నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ?నూతనంగా ముగ్గురు మిత్రులు చింతకాయల రాము. గుంత రవి. అయిలు ఆంజనేయులు గౌడ్ ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ ఆర్ (RRR) చాయ్ అడ్డ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి, ప్రాంగణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధికి ప్రోత్సాహం: సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభించి నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం అభినందనీయమని రాఘవేందర్ గౌడ్ కొనియాడారు. ?నేటి యువత కష్టపడే తత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నమ్ముకొని వ్యాపార రంగంలో ముందుకు సాగాలని సూచించారు. ?ఆర్ ఆర్ ఆర్ చాయ్ అడ్డ' నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సంస్థ వినియోగదారులకు నాణ్యమైన సేవలుందిస్తూ మంచి ఆదరణ పొందాలని, భవిష్యత్తులో మరిన్ని శాఖలను విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, చింతకాయల రాము. గుంత రవి. అయిలు ఆంజనేయులు గౌడ్. మరియు యువకులు శరత్. వద్దె సాయి. తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి**

**ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులపై విచక్షణ రహితంగా దాడులు చేయడమా**

**మంత్రివర్గం నుండి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్తరఫ్ చేయాలి**




**సంగారెడ్డి ప్రతినిధి జులై 24:** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంటర్ - ఉన్నత విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి లు మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులను ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ టి ఏ )ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, సంఘాల పిలుపు మేరకు నేడు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతమైందన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవక లు, విద్యార్థుల ప్రాణాలు బలిగొన్న ఘటనలకు రాజకీయ, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వ్యక్తిని ఇప్పటికీ పదవిలో కొనసాగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు రక్షిస్తున్నారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా విశ్వసనీయత కోల్పోయిన ఎన్టిఏ ను వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన, విద్యార్థులకు న్యాయం చేసే ప్రవేశ పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని, ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల డిమాండ్లపై స్పందించి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుండి తొలగించాలని, ఎన్టిఏను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ వాణి, నిఖిల్, సాయి కుమార్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్డర్స్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి

**డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి**



**మిర్యాలగూడ జూలై 24:** బిల్డర్స్ అసోసియేషన్ సమస్య పరిష్కరించేందుకు ముందు ఉంటానని డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ లో మిర్యాలగూడ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. చిలుకూరి బాలకృష్ణ మాట్లాడుతూ బిల్డర్స్ అసోసియేషన్ ఐక్యమత్యంతో అభివృద్ధి చెందాలన్నారు. కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో బిల్డర్స్ అసోసియేషన్ ఏర్పాటు అభినందనీయం అన్నారు. తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. మిర్యాలగూడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎండి. నయీముద్దీన్, ఉపాధ్యక్షులు టి. శ్యాంసుందర్, జనరల్ సెక్రెటరీ ఎండి. అమీర్ షరీఫ్, జాయింట్ సెక్రెటరీ యు. రమేష్, ట్రెజరర్ ఎం. రఘురాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలోసలహాదారులు కె లక్ష్మణ్ కుమార్, షేక్ అక్బర్ పాషా శాంతినికేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సబ్ రిజిస్టర్ షఫీ, డాక్టర్ మునీర్, సోనీ విజన్స్ అధినేత అబ్దుల్ సమద్, ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత ఎండి అన్వర్ పాషా, నాగరాజు, సైదులు, ఎండి గౌస్, యూసుఫ్, రాము, బధ్యానాయక్, ఆసీం, శ్రీను, చారి, కిషోర్, షబ్బీర్ పాల్గొన్నారు.



## ఎంపీఈఓ రాష్ట్రస్థాయి సహాయ నిరాకరణ ఉద్యమానికి ఏపీ ఎన్జీవో జిల్లా సంఘం సంపూర్ణ మద్దతు



**పుట్టపర్తి, జూలై 24ల:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీఈఓ ల రాష్ట్రస్థాయి సహాయ నిరాకరణ ఉద్యమం నాలుగో రోజు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో జిల్లా సంఘం, ఏఈఓ సంఘం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘంతో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు ఉద్యమ శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ లింగ రామ్మోహన్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ఎంపీఈఓ లు 24 గంటలు రైతులకు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచి వ్యవసాయ శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ 12 సంవత్సరాలుగా సేవలందిస్తున్న వారికి ఇప్పటికీ కనీస వేతన భద్రత, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఎంపీఈఓ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఏఈఓ జిల్లా సంఘం అధ్యక్షులు ఆనంద్ నాయక్ మాట్లాడుతూ, వ్యవసాయ శాఖలో ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు, శాఖకు విశేష సేవలందిస్తున్న ఎంపీఈఓ లకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరారు ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో సంఘం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఏపీ ఏఈఓ సంఘంతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, ఎంపీఈఓ ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పూర్తి మద్దతు కొనసాగుతుందని, న్యాయం జరిగే వరకు ఉద్యమానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు లింగ రామ్మోహన్, ఏపీ మహాశివ రాష్ట్ర అధ్యక్షులు కళాధర్, సత్యసాయి తాలూకా అధ్యక్షులు దేవేంద్ర, సహాయ అధ్యక్షులు మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్, జిల్లా మినిస్టీరియల్ స్టాఫ్ అధ్యక్షులు ఫక్రుద్దీన్ జిల్లా ఏఈఓ సంఘం అధ్యక్షులు ఆనంద్ నాయక్ పంచాయతీరాజ్ రిటైర్డ్ సూపర్డెంట్ గఫూర్ , అలాగే ఎంపీఈఓ నాయకులు రవికుమార్, జాఫర్ వలి, రాజేష్ బాబు, గంగారాజు, భవ్య, అనిత, లావణ్య, మీనా తదితరులు పాల్గొన్నారు ఎంపీఈఓ ల న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని, ఉద్యోగ భద్రతతో పాటు గౌరవప్రదమైన వేతనం కల్పించాలని అన్ని సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఫార్మసీ బిజినెస్‌లోకి డీమార్ట్... మందులపై 20 శాతం డిస్కౌంట్

దేశంలోని ప్రముఖ రిటైల్ సంస్థల్లో ఒకటైన డీమార్ట్ ఇప్పుడు మందుల వ్యాపారంలోకి అడుగు పెడుతోంది. ఇప్పటికే కిరాణా సరుకుల విషయంలో తక్కువ ధరల విధానంతో కస్టమర్లను ఆకట్టుకున్న డీమార్ట్, అదే వ్యూహాన్ని ఫార్మసీ రంగంలో కూడా ప్రయత్నిస్తోంది. మందులపై ఫ్లాట్‌గా 20 శాతం డిస్కౌంట్ ఇస్తూ కొత్త ప్రయోగాన్ని ప్రారంభించింది. రాధాకిషన్ దమానీ నేతృత్వంలోని అవెన్యూ సూపర్‌మార్ట్స్ సంస్థ డీమార్ట్ సూపర్‌మార్కెట్ చైన్‌ను నిర్వహిస్తోంది. మనీకంట్రోల్ కథనం ప్రకారం ఈ సంస్థ ఇప్పుడు ఫార్మసీ రిటైల్ వ్యాపారాన్ని భవిష్యత్ వృద్ధి అవకాశంగా చూస్తోంది. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లోని కొన్ని ఎంపిక చేసిన డీమార్ట్ స్టోర్లలో ఫార్మసీ కౌంటర్లను పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించింది. ఈ కౌంటర్లలో మందులపై 20 శాతం డిస్కౌంట్ అందిస్తోంది. కిరాణా వ్యాపారంలో డీమార్ట్ పాటించే రోజువారీ తక్కువ ధరల విధానాన్ని మందుల రంగంలో కూడా అమలు చేయాలని చూస్తోంది. ఈ కార్యక్రమాన్ని అవెన్యూ సూపర్‌మార్ట్స్‌కు పూర్తిగా చెందిన అనుబంధ సంస్థ రిఫ్లెక్ట్ హెల్త్‌కేర్ అండ్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఆర్‌పీఎల్) నిర్వహిస్తోంది. డీమార్ట్‌లో అనుభవం ఉన్న హితేష్ షా ఈ కొత్త వ్యాపారాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆర్‌హెచ్‌ఆర్‌పీఎల్ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.12.92 కోట్ల ఆదాయం నమోదు చేసింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. అయితే ఈ కాలంలో నష్టాలు కూడా పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.0.69 కోట్లుగా ఉన్న నష్టాలు 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.2.45 కోట్లకు చేరాయి. 2026 ఆర్థిక సంవత్సరంలో ఫార్మసీ విభాగం ఆదాయానికి సంబంధించిన వివరాలు అందుబాటులో లేవు. ఈ వార్త ప్రచురించే సమయానికి డీమార్ట్‌కు మనీకంట్రోల్ పంపిన ఈమెయిల్‌కు సంస్థ నుంచి స్పందన రాలేదు. ప్రస్తుతం డీమార్ట్‌కు దేశవ్యాప్తంగా 503 స్టోర్లు ఉన్నాయి. వీటి మొత్తం రిటైల్ ప్రదేశం సుమారు 20.7 మిలియన్ చదరపు అడుగులు. పరిశ్రమ వర్గాల ప్రకారం, డీమార్ట్ 20 శాతం ఫ్లాట్ డిస్కౌంట్ విధానం వల్ల స్థానిక చిన్న మెడికల్ షాపులపై మార్జిన్ ఒత్తిడి పెరగొచ్చు. ఇప్పటికే లాభాలు సాధించేందుకు ఇబ్బంది పడుతున్న ఈ-ఫార్మసీలపై కూడా పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది. 'మా పరువు తీశావ్' అంటూ నడిరోడ్డుపై దారుణం.. ప్రేమ కథకు రక్తపాతం ముగింపు..! ప్రతిభ ఉన్న పిల్లలకు గోల్డెన్ ఛాన్స్.. రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డు పొందే అవకాశం! డీమార్ట్ ప్రత్యేకంగా కొత్త ఫార్మసీ దుకాణాలు ఏర్పాటు చేయడం కంటే, ఇప్పటికే ఉన్న స్టోర్లలోనే ఫార్మసీ కౌంటర్లను ఏర్పాటు చేసే "షాప్-ఇన్-షాప్" విధానాన్ని ఎంచుకుంది. ఎంఎంఆర్‌లోని కొన్ని డీమార్ట్ స్టోర్లలో కొద్దిపాటి మెడికల్ కౌంటర్లతో ఈ ప్రయోగం నిశ్శబ్దంగా కొనసాగుతోంది. మొదటి దశలో కస్టమర్ల నుంచి వచ్చిన స్పందన ప్రోత్సాహకరంగా ఉండటంతో, ఈ సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించే విషయాన్ని సంస్థ పరిశీలిస్తోంది. అయితే డీమార్ట్ సాధారణంగా నెమ్మదిగా, జాగ్రత్తగా విస్తరించే విధానాన్ని అనుసరిస్తుంది కాబట్టి దేశవ్యాప్తంగా




విస్తరణ కూడా దశలవారీగా జరిగే అవకాశం ఉందని వర్గాలు చెబుతున్నాయి. "భారీగా కస్టమర్లు వచ్చే డీమార్ట్ కిరాణా స్టోర్లలోనే ఫార్మసీలను ఏర్పాటు చేయడం వల్ల సంప్రదాయ ఫార్మసీలు, ఆన్‌లైన్ ఫార్మసీలు ఎదుర్కొంటున్న రెండు ప్రధాన సమస్యలు తగ్గుతాయి. అవి కస్టమర్లను సంపాదించేందుకు అయ్యే ఖర్చు (సీఏసీ), అదనపు రియల్ ఎస్టేట్ ఖర్చులు" అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఓ పరిశ్రమ ప్రతినిధి తెలిపారు. భారత రిటైల్ మార్కెట్‌లో పోటీ పెరుగుతున్న సమయంలో డీమార్ట్ ఈ కొత్త అడుగు వేసింది. క్విక్-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు సంప్రదాయ రిటైలర్లపై ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో ఎక్కువ లాభాలు ఇచ్చే, కస్టమర్లు తరచూ వచ్చే విభాగాలపై కంపెనీలు దృష్టి పెడుతున్నాయి. ఓ దేశీయ బ్రోకరేజ్ సంస్థకు చెందిన విశ్లేషకుడు మాట్లాడుతూ, డీమార్ట్ నిర్వహణ లాభ మార్జిన్లు సాధారణంగా 7 నుంచి 8 శాతం మధ్య ఉంటే, ఫార్మసీ వ్యాపారంలో అవి 25 నుంచి 30 శాతం వరకు ఉండొచ్చని చెప్పారు. "ఫార్మసీ అనేది తరచూ కొనుగోలు చేసే, కస్టమర్లు ఎక్కువగా అనుసంధానమయ్యే విభాగం. బ్రాండెడ్ జనరిక్ మందుల్లో సాధారణంగా 25 నుంచి 30 శాతం వరకు స్థూల మార్జిన్లు ఉంటాయి. ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తుల్లో ఇవి ఇంకా ఎక్కువగా ఉండొచ్చు. ఇప్పటికే ఉన్న స్టోర్ స్థలాన్ని ఉపయోగించుకోవడం వల్ల డీమార్ట్ 20 శాతం డిస్కౌంట్ ఇచ్చినా వ్యాపార పరంగా లాభదాయకంగా కొనసాగగలదు" అని ఆ విశ్లేషకుడు చెప్పారు. డీమార్ట్ ఫార్మసీ రంగంలోకి రావడాన్ని రిటైల్ పరిశ్రమ ఆసక్తిగా గమనిస్తోంది. అయితే కిరాణా వ్యాపారంలో పనిచేసిన విధానాన్ని ఆరోగ్య రంగంలో అమలు చేయడం అంత సులభం కాదని పరిశ్రమ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫార్మసీ వ్యాపారంలో భారీ డిస్కౌంట్లు ఇవ్వడం దీర్ఘకాలంలో కొనసాగుతుందా అనే ప్రశ్నలు ఉన్నాయని థైరోకేర్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాహుల్ గుహా తెలిపారు.

## ఈ మేక పాలు లీటర్ రూ. 600..
# పిల్ల ధర ఏకంగా లక్ష రూపాయలు..!

జమునాపారి మేకల పెంపకం లాభదాయక వ్యాపారం. అధిక పాల ఉత్పత్తి, వేగవంతమైన సంతానోత్పత్తి, మార్కెట్‌లో మంచి డిమాండ్ దీని ప్రత్యేకతలు. భారతదేశంలో మేకల పెంపకాన్ని లాభదాయకమైన వ్యాపారంగా మార్చిన జాతుల్లో జమునాపారి మేకకు ప్రత్యేక గుర్తింపు ఉంది. భారీ శరీరం, పొడవాటి వేలాడే చెవులు, వేగంగా పెరిగే స్వభావం, అధిక పాల ఉత్పత్తి, మంచి సంతానోత్పత్తి సామర్థ్యం వంటి ప్రత్యేక లక్షణాలతో ఈ జాతి రైతులను విశేషంగా ఆకర్షిస్తోంది. వాణిజ్య స్థాయిలో మేకల పెంపకం చేపడుతున్న రైతులు, బ్రీడింగ్ ఫారాలు జమునాపారి మేకల పెంపకానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. లోకల్ 18 తమిళనాడు ప్రతినిధి అక్షల్య సేకరించిన సమాచారం ఆధారంగా.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలనుకునే యువ రైతులకు కూడా ఇది మంచి అవకాశంగా మారుతోందని తెలుస్తోంది. జమునాపారి మేకల పాలు మార్కెట్లో ప్రత్యేక డిమాండ్ ఉంది. పోషక విలువలు అధికంగా ఉండటంతో ఈ పాలు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తాయని నమ్ముతారు. అందుకే ఒక లీటర్ మేక పాలు సుమారు రూ.600 వరకు విక్రయమవుతున్నాయని రైతులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ పాలతో సబ్బులు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందుతున్నారు. దీంతో పాలు విక్రయించడమే కాకుండా వాటి ద్వారా మరిన్ని ఆదాయ మార్గాలను కూడా రైతులు సృష్టించుకుంటున్నారు. ఈ జాతి మేకలకు ఉన్న మరో ప్రత్యేకత వాటి సంతానానికి మార్కెట్లో ఉన్న భారీ డిమాండ్. మంచి జన్యు లక్షణాలు కలిగిన జమునాపారి పిల్లలు ఒక్కోటి లక్ష రూపాయల వరకు విక్రయమవుతుండగా, అద్భుతమైన శరీర నిర్మాణం కలిగిన పెద్ద మేకలు కొన్ని లక్షల రూపాయల ధర పలికిన సందర్భాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా రంజాన్, బక్రీద్ వంటి పండుగల సమయంలో ఈ జాతి మేకల ధరలు మరింత పెరుగుతాయని పెంపకందారులు చెబుతున్నారు. దీంతో మేకల విక్రయం ద్వారా కూడా రైతులకు మంచి లాభాలు లభిస్తున్నాయి. జమునాపారి మేకల పెంపకం పెద్ద కష్టం కాదు. సుమారు 150 రోజుల గర్భధారణ కాలం ఉండే ఈ మేకలు రెండు సంవత్సరాల్లో మూడు పిల్లలకు జన్మనివ్వగల సామర్థ్యం కలిగి



ఉంటాయి. వేరుశనగ మొక్కలు, మొక్కజొన్న కంకులు, మల్బరీ ఆకులు, పచ్చిమేత వంటి సాధారణ మేతతో పాటు అవసరమైన సమయంలో టోటల్ మిక్స్‌డ్ రేషన్ (ఎపీ=) అందిస్తే వేగంగా ఎదుగుతాయి. సరైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తే మంచి దిగుబడి సాధ్యమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా జమునాపారి మేకలకు మంచి గిరాకీ ఉంది. అధిక పాల ఉత్పత్తి, వేగవంతమైన సంతానోత్పత్తి, భారీ మార్కెట్ విలువ, పండుగల సమయంలో పెరిగే డిమాండ్ వంటి అనేక అంశాలు ఈ జాతిని లాభదాయకమైన వ్యాపారంగా నిలబెడుతున్నాయి. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్న రైతులు, గ్రామీణ యువత, కొత్తగా పశుపోషణ రంగంలోకి రావాలనుకునే పారిశ్రామికవేత్తలకు జమునాపారి మేకల పెంపకం ప్రస్తుతం ఆశాజనకమైన అవకాశంగా మారుతోంది.

## వంట నూనె దిగుమతుల్లో భారీ పతనం..
# మోదీ చెప్పిన ఒక్కమాటతో

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వంట నూనె వినియోగాన్ని తగ్గించాలనే పిలుపు ప్రభావం కనిపిస్తున్నట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. జూన్ నెలలో దేశంలోని వంట నూనె దిగుమతులు గత ఏడాదితో పోలిస్తే 29 శాతం తగ్గి 11.46 లక్షల టన్నులకు చేరాయి. ముఖ్యంగా పామాయిల్ దిగుమతులు తగ్గడం ఇందుకు ప్రధాన కారణంగా పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి వంటి అంశాల నేపథ్యంలో దేశ ప్రజలు వంట నూనె వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తి ప్రభావం కనిపిస్తోంది. 2026 మేలో ప్రధాని ఇచ్చిన పిలుపు తర్వాత, జూన్ నెలలో భారతదేశపు వంట నూనె దిగుమతులు గణనీయంగా తగ్గాయి. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే దిగుమతులు 29 శాతం తగ్గి 11.46 లక్షల టన్నులకు చేరుకున్నాయి. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (రాజూూ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుత చమురు సంవత్సరం ప్రారంభమైన తర్వాత ఇంత తక్కువ స్థాయిలో వంట నూనె దిగుమతులు నమోదు కావడం ఇదే తొలిసారి. సాధారణంగా దేశీయ అవసరాలను తీర్చడానికి భారత్ పెద్ద మొత్తంలో వంట నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచంలోనే వంట నూనెలను అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశంగా భారత్ కొనసాగుతోంది. 2025 జూన్‌లో దేశం 16.16 లక్షల టన్నుల వంట నూనెలను దిగుమతి చేసుకోగా, 2026 జూన్‌లో ఈ మొత్తం 11.46 లక్షల టన్నులకు పడిపోయింది. చమురు సంవత్సరం నవంబర్ నుంచి అక్టోబర్ వరకు కొనసాగుతుంది. అయితే, జూన్‌లో దిగుమతులు తగ్గినప్పటికీ, ప్రస్తుత 2025-26 చమురు సంవత్సరం మొదటి ఎనిమిది నెలల కాలంలో (నవంబర్ 2025 నుంచి జూన్ 2026 వరకు) మొత్తం దిగుమతులు మాత్రం గత ఏడాది కంటే ఎక్కువగా ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 99.55 లక్షల టన్నులుగా ఉన్న వంట నూనె దిగుమతులు, ఈసారి 105.7 లక్షల టన్నులకు పెరిగాయి. 2026 మేలో పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని, ప్రజలకు



పలు సూచనలు చేశారు. దేశ విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడం కోసం ఒక సంవత్సరం పాటు బంగారం కొనుగోళ్లు, విదేశీ ప్రయాణాలను తగ్గించాలని ఆయన సూచించారు. అలాగే ఇంటి నుంచి పని చేసే విధానాలను ప్రోత్సహించాలని, వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని, దిగుమతి చేసుకునే రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ప్రధాని విజ్ఞప్తి నేపథ్యంలో వినియోగదారుల ప్రవర్తనలో మార్పులు రావడంతో పాటు, దిగుమతులపై కూడా ప్రభావం పడినట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. జూన్ నెలలో వంట నూనె దిగుమతులు తగ్గడానికి ప్రధాన కారణం పామాయిల్ దిగుమతులు తగ్గడమేనని రాజూూ తెలిపింది. మే నెలతో పోలిస్తే జూన్‌లో పామాయిల్ దిగుమతులు 10.5 శాతం తగ్గి 4.87 లక్షల టన్నులకు పడిపోయాయి. ముడి పామాయిల్ దిగుమతులు మే నెలలో 5,46,456 టన్నులుగా ఉండగా, జూన్‌లో 4,88,863 టన్నులకు తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల మార్పులు, డిమాండ్ తగ్గుదల వంటి అంశాలు ఈ తగ్గుదలకు కారణమయ్యాయి. ఇక సోయాబీన్ నూనె దిగుమతులు కూడా



# సిరీస్‌పై భారత్ గురి


## నేడు జింబాబ్వేతో రెండో టి20

**సాయంత్రం గం. 4:30 నుంచి**
**యునైటెడ్ 8 స్పోర్ట్స్ చానెల్, ఫ్యాన్ కోడ్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం**

హరారే: శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో భారత జట్టు తొలి టి20 సిరీస్ సాధించేందుకు విజయం దూరంలో ఉంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత జట్టుకు ఒక్క గెలుపు కూడా దక్కలేదు. జింబాబ్వేతో మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా అలవోక విజయం అందుకుంది. అదే జోరును రెండో మ్యాచ్‌లోనూ కొనసాగించాలని శ్రేయస్ అయ్యర్ బృందం పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను 2--0తో సొంతం చేసుకుంటుంది. తొలి మ్యాచ్‌లో టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ మెరుపు బ్యాటింగ్‌తో అర్ధ సెంచరీ సాధించాడు. ఓపెనర్ అభిషేక్ శర్మ విఫలమైనా... ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ నిలకడగా రాణించి భారత్‌కు 40 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కట్టబెట్టారు. మరోవైపు జింబాబ్వే జట్టుకు బ్యాటర్లు ఆశించిన స్కోరును అందించలేకపోయారు. కెప్టెన్ సికందర్ రజాతోపాటు బెన్ కరన్, బ్రియాన్ బెనెట్, డియాన్ మైర్స్ తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. ర్యాన్ బర్ల్, వెస్లీ మధెవెరె, మరుమని కాస్త పోరాడటంతో జింబాబ్వే స్కోరు 100 దాటగలిగింది. జింబాబ్వే బౌలర్లు ముజరబాని, ఎన్‌గరావా ఫర్వాలేదనిపించినా.. జింబాబ్వే నిర్దేశించిన లక్ష్యం తక్కువగా ఉండటంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో నిలవాలంటే అటు బ్యాటింగ్‌తోపాటు ఇటు బౌలింగ్‌లో జింబాబ్వే రాణించాల్సి ఉంటుంది.

# త్రుటిలో చేజారె...

**పారా స్విమ్మింగ్‌లో నాలుగో స్థానంలో నిలిచిన రవి బుడిగిన**



గ్లాస్గో: కామన్వెల్త్ గేమ్స్ తొలి రోజు శుక్రవారం భారత్ పతకాల బోణీ కొట్టలేకపోయింది. పారా స్విమ్మింగ్ ఎస్13 (దృష్టిలోపం) కేటగిరీ పురుషుల 100 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ స్విమ్మర్ రవి వీర వెంకట భవాని కార్తీక్ బుడిగిన నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో కాంస్య పతకాన్ని చేజార్చుకున్నాడు. రవి 100 మీటర్ల లక్ష్యాన్ని 57.57 సెకన్లలో ముగించి నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. భారత్‌కే చెందిన మరో స్విమ్మర్ ఇమామ్ అలీ (1ని:03.73 సెకన్లు) ఏడో స్థానంలో నిలిచాడు. నాథన్ హెండ్రిక్స్ (దక్షిణాఫ్రికా; 54.54 సెకన్లు), స్టీఫెన్ క్లెగ్ (స్కాట్లాండ్; 55.16 సెకన్లు), మాథ్యూ రెడ్‌ఫెర్న్ (ఇంగ్లండ్; 56.86 సెకన్లు) వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. పారా పవర్‌లిఫ్టింగ్‌లోనూ భారత్‌కు నిరాశ ఎదురైంది. పురుషుల లైట్ వెయిట్ కేటగిరీలో భారత లిఫ్టర్లు అశోక్ (143.8 పాయింట్లు) నాలుగో స్థానంలో, పరమ్‌జీత్ కుమార్ (135.6 పాయింట్లు) ఆరో స్థానంలో నిలిచారు. మహిళల లైట్ వెయిట్ కేటగిరీలో భారత లిఫ్టర్ సుమన్ దేవి (88.4 పాయింట్లు)... హెవీ వెయిట్ కేటగిరీలో కస్తూరి రాజమణి చివరిదైన ఆరో స్థానంలో నిలిచారు.

**జాదుమణి శుభారంభం**

పురుషుల బాక్సింగ్ 55 కేజీల విభాగంలో భారత బాక్సర్ జాదుమణి సింగ్ శుభారంభం చేశాడు. ఆరోన్ కులెన్ (స్కాట్లాండ్)తో జరిగిన తొలి రౌండ్‌లో జాదుమణి 5:0 స్కోరుతో ఘనవిజయం సాధించి ప్రీక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల స్విమ్మింగ్‌లో రెండుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న శ్రీహరి నటరాజ్ 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. లాన్ బౌల్స్‌లో భారత మహిళల జట్టు పెయిర్స్ ఈవెంట్‌లో 2--0తో దక్షిణాఫ్రికా జట్టును ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో పుతుల్ సోనోవాల్ టైబ్రేక్‌లో సెసిల్ అలెగ్జాండర్ (ఫాల్?కలాండ్ ఐలాండ్స్)పై గెలుపొందాడు.

కామన్వెల్త్ గేమ్స్ తొలి స్వర్ణ పతకం ఇంగ్లండ్ ఖాతాలోకి వెళ్లింది. పురుషుల పారా పవర్‌లిఫ్టింగ్ లైట్ వెయిట్ కేటగిరీలో ఇంగ్లండ్ లిఫ్టర్ మార్క్ స్వాన్ విజేతగా నిలిచాడు. మార్క్ స్వాన్ 153.9 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. రొలాండ్ ఇజురికి (నైజీరియా) రజతం, బోనీ గుస్టిన్ (మలేసియా) కాంస్యం సాధించారు. మహిళల పారా పవర్‌లిఫ్టింగ్ లైట్ వెయిట్ కేటగిరీలో ఎస్తెర్ న్వొర్గో (నైజీరియా; 119 పాయింట్లు) స్వర్ణం, ఎస్తెర్ ఒయెమా (నైజీరియా; 115.5 పాయింట్లు) రజతం, ఒలీవియా (ఇంగ్లండ్; 106.6 పాయింట్లు) కాంస్యం గెల్చుకున్నారు.





# జాక్వెలిన్, సుకేశ్‌లపై అభియోగాలు నమోదు చేయండి

### మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు

న్యూఢిల్లీ: రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసు లో మోసగాడు సుకేశ్ చంద్రశేఖర్, బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్, మరో 15మందిపై అభి యోగాలు నమోదు చేయాలని ఢిల్లీ కోర్టు శనివా రం ఆదేశించింది. నిందితులందరిపైనా ప్రాథ మికంగా బలమైన సాక్ష్యాధారాలున్నా యని అదనపు సెషన్స్ జడ్జి (ఏఎస్‌జే) ప్రశాంత్ శర్మ పేర్కొన్నారు.

మనీ లాండరింగ్ చట్టంలోని సెక్షన్ 3, 4కింద వీరిపై అభియోగాలు నమోదు చేయా లన్నారు. దీంతో, ఈ కేసు విచారణ త్వరలో ప్రారంభం కానుంది. ఈ కేసులో పలుమార్లు జాక్వెలిన్‌ను ప్రశ్నించిన ఈడీ సప్లిమెంటరీ ఛార్జిషీట్‌లో మొదటిసారిగా ఆమె పేరును చేర్చింది. పింకీ ఇరానీ ద్వారా సుకేశ్ నుంచి ఆమె ఖరీదైన బహు మతులను పొందినట్లు రెండో సప్లిమెంటరీ చార్జి షీట్‌లో పేర్కొంది. సుకేశ్ నేర కార్యకలాపాలు తెలిసిన తర్వాత కూడా అతడితో జాక్వెలిన్ సంబంధాలు కొనసాగించిందని, మనీలాండరింగ్‌తో ఆమెకూ సంబంధాలున్నాయని ఈడీ ఆరోపిస్తోంది. ఆమె బాధితురాలు కాదని పేర్కొంది. ఢిల్లీ పోలీసులు సుకేశ్‌ను 2017లో అరెస్ట్ చేయగా, 2021లో ఈడీ అతడిని అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో సుకేశ్ భార్య లీనా, దీపక్ రమ్నానీ, ప్రదీప్ రమ్దానీ, బి. మోహన్‌రాజ్, అరుణ్ ముత్తు, డి.కమ్లేశ్ కొఠారి, పింకీ ఇరానీలతోపాటు మరికొందరు కూడా నిందితులుగా ఉన్నారు.

# దిల్ రాజ్ నిర్మాతగా సల్మాన్ మూవీ



పూజా కార్యక్రమాలతో ప్రారంభం

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శు క్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. షూటింగ్ ప్రారంభంపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌ను వచ్చే ఏడాది ఈద్ పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ నిరాశ చెందవద్దు. మీ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉంటుంది అని అభిమానులకు హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఈద్ సందర్భంగా ఆయన సినిమాలు విడుదలై భారీ విజయాలు సాధించడం తెలిసిందే. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. తెలుగు చిత్రసీమలో విజయవంతమైన సినిమాలతో గుర్తింపు పొందిన వంశీ పైడిపల్లి ఈ సినిమాతో హిందీ చిత్రసీమలో అడుగుపెడుతున్నారు. సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో కథ సిద్ధం చేసినట్లు సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో, ప్రేక్షకులను ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాలతో సినిమా రూపొందనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో, టాలీవుడ్ హిట్ దర్శకుడు కలయికలో వస్తున్న ఈ చిత్రం అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. ఈద్ విడుదల లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సినిమా, సల్మాన్ ఖాన్ కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలుస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, గత కొన్నాళ్లుగా సల్మాన్ ఖాన్ హిట్స్ అందించలేక నిరాశలో ఉన్నారు.టాలీవుడ్ డైరెక్టర్‌తో చేస్తున్న సినిమాతో అయిన మంచి హిట్ అందుకుంటాడా అనేది చూడాలి.



# మెక్సికోలో వారణాసి సందడి

### భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపు

### రాజమౌళి వీడియో వైరల్

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న 'వారణాసి' మూవీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ సినిమా గురించి వచ్చే చిన్న వార్త అయినా సోషల్ మీడియాను ఊపేస్తోంది.




# 15 ఏళ్ల తర్వాత సమీరా రెడ్డి రీఎంట్రీ.. బిగ్ మూవీలో ఛాన్స్

బాలీవుడ్ నటి సమీరా రెడ్డి సుమారు 15 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇస్తుంది. 2014లో వ్యాపారవేత్త అక్షయ్ వర్దేను వివాహం చేసుకున్న సమీరా.. అంతకు ముందే సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. కృష్ణం వందే జగద్గురుం (2012) మూవీలో ప్రత్యేక గీతంలో మాత్రమే ఆమె కనిపించారు. అయితే, ఇప్పుడు సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'ఆఖ్రీ సవాల్'లో కీలక పాత్రలో ఆమె నటిస్తుంది. ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఆఖ్రీ సవాల్ మూవీలో సమీరా రెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. తన రీఎంట్రీ గురించి తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తను నటించబోయే పాత్రల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటున్నానని సమీరా వెల్లడించింది. రొటీన్ కమర్షియల్ పాత్రల కంటే, నటనకు ఆస్కారం కల్పించే అర్థవంతమైన పాత్రలపైనే తన దృష్టి ఉంటుందని ఆమె నొక్కి చెప్పింది. ఆఖ్రీ సవాల్ చిత్రాన్ని జాతీయ అవార్డు దర్శకుడు అభిజీత్ మోహన్ వారంగ్ తెరకెక్కిస్తున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ప్రయాణాన్ని కథగా రాసుకుని ఈ మూవీని తీసినట్లు సమాచారం. ఇందులో సంజయ్ దత్ ప్రొఫెసర్ గోపాల్ నాదకర్ణిగా ఒక కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి కుమారుడు నమాశి చక్రవర్తి పీహెచ్‌డీ విద్యార్థి పాత్రలో కనిపించబోతున్నాడు.

# ఆ క్రేజీ సినిమాలో మృణాల్.. ఈసారైనా నమ్మొచ్చా?

కొన్ని సినిమాలు అనుకున్న వెంటనే ప్రారంభం కావు. ఎందుకో ఎవరికీ అర్థం కాదు. తెలుగులో అలాంటి ఓ మూవీ ఉంది. నాని, నితిన్, శర్వానంద్ ఇలా పలువురు హీరోలు నటిస్తారని టాక్ వచ్చిన ఆ మూవీలో సాయిపల్లవి, కీర్తి సురేశ్ లాంటి హీరోయిన్లు లీడ్ రోల్ చేస్తారని రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఊహించని విధంగా మృణాల్ పేరు వినిపిస్తోంది. ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? ప్రాజెక్ట్ ఎక్కడివరకు వచ్చింది? స్వతహాగా కమెడియన్ అయినప్పటికీ 'బలగం' మూవీతో దర్శకుడిగా మారిన వేణు బంపర్ హిట్ కొట్టాడు. దీని తర్వాత 'యల్లమ్మ' పేరుతో ఓ మూవీ చేయాలి. రెండు మూడేళ్ల నుంచి దీని గురించి వినిపిస్తూనే ఉంది. కానీ ఎంతకీ ముందుకు కదలట్లేదు. అసలు ప్రస్తుతం షూటింగ్ జరుగుతుందా లేదా అని చెప్పలేని పరిస్థితి. తొలుత ఈ సినిమాలో హీరోగా నాని చేస్తాడని రూమర్స్ వచ్చాయి. కానీ అతడు నో చెప్పడంతో నితిన్ లైన్‌లోకి వచ్చాడు. గతేడాది తన 'తమ్ముడు' మూవీ రిలీజ్ టైంలో జరిగిన ప్రమోషన్లలో నితిన్ దీని గురించి చెప్పాడు. కానీ 'తమ్ముడు' ఘోరమైన డిజాస్టర్ కావడంతో నితిన్‌ని సైడ్ చేశారు. తర్వాత శర్వానంద్ పేరు వినిపించింది. కట్ చేస్తే సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా ప్రకటించారు. ఓ వీడియోని కూడా రిలీజ్ చేసి షాకిచ్చారు.హీరో సెట్ అయ్యాడు గానీ హీరోయిన్ ఎవరనేది ఇప్పటికీ ప్రశ్నగానే మిగిలిపోయింది. తొలుత సాయిపల్లవి అన్నారు. ఆమె సెట్ అవ్వలేదు.










# టాక్సిక్‌లో యాక్షన్ సన్నివేశాలు అదుర్స్

### దర్శకురాలు గీతూమోహన్ ప్రతిభ అద్భుతం అన్న యశ్

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఈ సినిమా టీజర్ విడుదలైన నాటి నుంచి చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. 'టాక్సిక్'లోని సన్నివేశాల గురించి యశ్ ఇటీవల సినిమాకాన్ వేడుకలో మాట్లాడారు. ఈ యాక్షన్ చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు తెరకెక్కిస్తు న్నందువల్ల సరికొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌పై ప్రశంసలు కురిపించారు. 'సాధారణంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు అంటే పురుష దర్శకులే బాగా చేస్తారనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ, ఈ గ్యాంగ్‌స్టర్ కథను ఒక మహిళా కోణంలో చూపించడం అనేది చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని శృంగార సన్నివేశాల నుంచి యాక్షన్ సీన్స్ వరకు ప్రతి దానిలోనూ ఆమె ఆలోచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సున్నితమైన భావాలను ఎంత హృద్యంగా చూపించారో.. యాక్షన్ సన్నివేశాలను కూడా అదే స్థాయిలో తెరకెక్కించారు. అన్నిరకాల భావోద్వేగాలను లేడీ డైరెక్టర్ ఇంత బాగా ప్రజెంట్ చేయగలరా అని ఆమెతో ప్రయాణించాకే నాకు అర్థమైంది. ఇందులోని సన్నివేశాలు గతంలో చూడనివిధంగా విభిన్నంగా ఉంటాయి. గీతూ గొప్ప రచయిత కూడా.. ఆమె నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని యశ్ అన్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యశ్ సరసన ఐదుగురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAI, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/